[illegible] "నా శాస్త్రమంతా కాదని, మాస్టారూ"
"......................."
"మీరింకా పెళ్లి చేసుకోలేదా మాస్టారూ?"
"........................."
"అయితే నామీద కసి యింకా తీరలేదన్న మాట......?"
"నువ్వు ప్రవహించిన రక్తం పోయి కొత్త రక్తం వచ్చినా ఎందుకో నేను పెళ్లి చేసుకోలేకపోతున్నాను. బహుశా నేను మనిషి నైనందుకేమో!"
కాంతకిది ఎదురు చూడని సమాధానమేమీ కాదు. రాజు మనసెరిగిన కాంత కావాలని ప్రశ్నించింది కాని, అతన్నుంచి వచ్చే సమాధానం తెలియకనా? ఒకప్పుడైతే అతని మాటంతే తగిన సమాధానం చెప్పి నవ్వించేదే. నేనే గెలిచాను చూడండి మాస్టారు, అని చిరు దరహాసం వలకబోసేదే! అవి పాతరోజులు. ఇప్పుడతని మాటల బరువును మోయలేక కృంగిపోయింది. పెనుగాలికి చిగురాకులా వణికింది. ఆ తొట్రుపాటు బాహ్యంగా ప్రదర్శించకపోయినా, అద్దంలాంటి ముఖంమీద ప్రతిబింబితమై వుంది. — కంపించే పెదవుల్ని బిగించి, రాజు ముఖంలోకి చూడలేక మొహాన్ని చాటు చేసుకుంది.
రాజు అవకాశాన్ని జారవిడవ దలచలేదు—
"అవును కాంతా, చిరిగిన చొక్కాకు, ఎన్ని మాసికలు వేసినా కొత్తదికాదు. 'కొత్త చొక్కా' అని అందిమీద రాసి పెట్టినా కొత్త చొక్కా, కాలేదు."
కాంత సజలనేత్రాలు తళుక్కుమన్నాయి. రాజుకు కనిపించకుండా కన్నీళ్లు తుడుచుకుందామని ప్రయత్నించింది. రాజు ఆమె కళ్లల్లోకే గుచ్చి చూస్తున్నందు కా ప్రయత్నం విఫలమైంది.
"అన్నయ్యా......, రైలు బయలుదేరబోతుంది, ఆయన పిలుస్తున్నారు."
చెల్లెలి చెదరైన మనస్సును కూడగట్టుకొని భారతికి సమాధాన మిచ్చాడు రాజు—
"ఆ ......, అవును. మరే, రైలు కైమయిందికదూ. ....., వస్తున్నానమ్మా........"
అన్నాడే కాని, అక్కడనుంచి అడుగు కదపలేకపోయాడు.
"అన్నయ్యా......" భారతి తొందర చేసింది.
"చూడు భారతీ....., ఈమె నాకు బొంబాయిలో స్నేహితురాలు......."
"పేరు కాంత. అవునా......?" రాజు వదిచ వాక్యాన్ని పూరించింది భారతి.
"మా అన్నయ్య మీపేరు ఎప్పుడూ చెప్పకపోయినా మీ ముఖం చూడగానే అలా అనిపించింది, పొరపాటయితే క్షమించండి." అంది కాంతతో హైగా.
'ఎంత అసాధ్యురాలు?' అనుకున్న కాంత—
"మీగురించి నాకు బాగా తెలుసు. మీ అన్నయ్య నాతో చెబుతూ వుండేవారు." అంది.
"ఆ అన్నయ్య ఎప్పుడో చచ్చిపోయాడు."
అంటూ రాజును చేయిపట్టుకుని గబగబా లాక్కుపోయింది భారతి.
"ఫస్ట్ క్లాస్ రిజర్వేషన్ లేదండమ్మగారూ...."
అని ఎవరో కాంతతో చెబుతున్న మాటలు రాజుకు దూరమైపోయాయి.
చెల్లెలిచేయి విడిపించుకునేందుకు ప్రయ

తప్పిపోయిన రైలు

'ఆకాశరాజు'

త్నించాడు. కాని, అప్పుడే బయలుదేరబోతున్న రైలు ఆ ప్రయత్నానికి ప్రోత్సాహం ఇవ్వలేకపోయింది.

వాడిపోయిన రాజా మొహాన్ని చూసి అతని బావ అడిగాడు. రాజా మాట్లాడ్లేదు. నిర్లిప్తంగా అలా చూస్తున్నాడు.

"నన్ను క్షమించన్నయ్యా....."

చెల్లెల్ని క్షమించానన్నట్టుగా రాజా కనురెప్పలు బరువుగా మూశాడు. టపటపా రాలిన కన్నీటిబొట్లు భారతి తలమీద మెరిశాయి.

బావ ఏదో అడగాలనుకున్నాడు. భారతి ముఖంలోని భావాల్ని పసిగట్టి వూరుకున్నాడు.

రైలు పరుగెత్తుతున్నకొద్దీ పట్నవాసపు ఛాయలు అంతకంతకు దూరమై పోతున్నాయి. బరువు బ్రతుకును మోసుకుని రైలు పాతాళంలోకి వెళ్ళిపోతున్నట్టుగా వుంది రాజాకు.

* * *

"మిమ్మల్ని ప్రేమించాను మాస్టారు..... నేనిలా చెప్పడంతో అర్థంలేదు నేనెంతగా ప్రేమించానో మీకూ తెలుసు. కాని........ కాని...... పెళ్ళి చేసుకోలేను.........."

కాంత అన్న ప్రతి అక్షరం రాజాకు గుర్తుంది. ఎన్నటికీ మరచిపోలేని అక్షరాలవి. స్వర్ణాక్షరాలు కాకపోయినా, గుండెల్లో చెక్కిన శిలాక్షరాలు.

"నన్నేంచేద్దామనుకుంటున్నావు?"

"మంచి సంబంధం చూసుకుని మీరు పెళ్లి చేసుకోండి. నన్ను మరచి పోవద్దు."

"నిన్ను మరచిపోకుండా నన్నెలా పెళ్లి చేసుకోమంటావు?"

"నన్ను క్షమించండి మాస్టారూ.... నేను అశక్తురాల్ని, నన్ను మన్నించండి ప్లీజ్..."

రాజా గుండెల్ని తడిపిన కన్నీళ్ళు అతని గుండెల్లో శిలాక్షరాలని చెరపేందుకు వృధా యత్నం చేశాయి.

గుండెను పిండిన మాటలు రాజా కళ్ళల్లో రక్తం స్రవింపజేశాయి.

"ప్లీజ్.... మీరలా కన్నీరు పెట్టకండిమాస్టారూ మీనాన్నగారు పోయినప్పుడు కూడా మీరు ఏడవలేదు. అటువంటిది........ ఇప్పుడు......"

"ఆమాత్రం గ్రహించుకుంటే ధన్యుడినే కాంతా! వెళ్ళు. నువ్వైనా సుఖంగా వుండు."

"వెళ్ళమంటారా?"

"అవును."

"నన్నుండమనే వాళ్లెవరూ లేనేలేరు." భోరుమని ఏడ్చింది కాంత.

ఆ ఏడుపు రాజా హృదయాన్ని కరిగించినా ప్రయోజనం లేదు.

"నన్నెడబ్బాయని నువ్వెందుకలా అయిపోవాలి? వెళ్లు కాంతా, ఒక్కటి మాత్రం గుర్తుంచుకో. నేను నీకూడానే వస్తాను .... నేను నీకూడానే వస్తాను."

చివరివాక్యం కాంతకు అర్థమైందో లేదోగాని పరీక్షగా చూసింది.

ఇది, సంవత్సరకాలంపాటు అత్యంత సన్నిహితమైన స్నేహం తర్వాత విడిపడే రోజున జరిగిన ఆఖరి సంభాషణ.

కాంత తన నుంచి దూరమవుతుందని తలచుకున్నప్పుడు హృదయం స్పందించడం మానేసింది. కళ్లు నీళ్ళతోనిండి దృష్టిని కనిపించనివ్వలేదు. రక్తం నెత్తికెక్కి చెవులకు తన్ని దిరడా కొట్టేసింది. సర్వేంద్రియాలు చలన రహితమైపోయాయి.

'కాంతకు తెలుసు. తెలిసే ఇంతటి సాహసానికి తలపడుతుందంటే, ఎక్కడో ఏదో లోపం జరిగింది. ఏదో పెద్ద విపత్తు సృష్టించబడివుంది. లేకపోతే కాంత నానుంచి వేరుకాదు. కారణం ఎందుకు చెప్పలేకపోయింది? ఎందుకంత అసమర్థురాలై పోయింది కాంత? నన్ను రెచ్చ గొట్టింది ఎందుకు? నాలో ఆశలు రేపిందెందుకు? నట్టేట ముంచి నానుంచి దూరంగా ఎందుకు తప్పుకుంటూ వుంది? ఎందుకిలా చేసింది?'

రాజా, తెలిసీ ఎవరికీ ద్రోహం చేయలేదు. అయినా ఇదో కుట్ర అనుకున్నాడు. అందరూ కలిసి తన్ను వ్యూహంలో యిరికించినట్టనిపించింది. మహత్తర శక్తి ప్రమేయమేదో కాంత ఎడబాటులో కనిపించింది. కాంత తనకు అన్యాయం చేసింది, క్షమించరాని తప్పిదం చేసింది. ఇది భరించరాని నేరం..........

'నానుంచి ఒక్క క్షణం ఎడబాటును సహించలేని నా కాంత ఇలా చేస్తుందా?' అని కుమిలిపోయాడు.

అతనికి సమాధానం లేదు. దేనికీ సమాధానం లేదు. కాంత పెళ్ళయిపోయింది అత్తవారింటికి వెళ్ళిపోయింది. ఆమె వెళ్ళినరోజే మాట నిలబెట్టుకుందామనుకున్నాడు రాజా. 'నేను నీకూడా వస్తానని' మాటిచ్చాడు. అంచేత అంతర్థానమై ఆమెను వెంటాడాలనుకున్నాడు.

పాడు ప్రపంచం దేనికీ స్వతంత్రం లేదు. చద్దామనుకున్నా చావనివ్వదు. మీ ప్రాణ స్నేహితులెవరోయ్...... నిన్నెలా చావనిస్తాము? అంటూ నడుంకట్టుకు వచ్చారు, ఎప్పుడూ రాని ప్రాణ రక్షకులు! వాళ్ళ చేతుల్లో తన ప్రాణాలు లేచి నుంచున్నాయి.

వంచితుడుగా మిగిలిపోయాడు రాజా. సర్వ విధాలా మోసగింపబడ్డవాడుగా మిగిలిపోయాడు. మృత్యువు కూడా అతన్ని అసహ్యించుకుంది. స్వీకరించలేక పోయింది. బ్రతుకుమీద ఆశవున్నవాళ్ళంతా ఆత్మహత్య మహా పాతకమనే అంటారు. మళ్లీ బ్రతికిం తర్వాత బరువు వాళ్ళకేం తెలుస్తుంది? ఎవళ్ళ మట్టుకు వాళ్ళు 'హమ్మయ్య' అనుకొని చేతులు దులుపుకుపోయారు. అక్కడితో వాళ్ల పనై పోయింది.

"మమ్మల్నందర్నీ ఏం చేద్దామనుకున్నావు? మాకంటే 'అది' ముఖ్యమై పోయిందా?" అంది భారతి కళ్ళల్లో నీళ్ళు నింపుకుని.

భారతికి ఏ ఒక్కనాడూ సమాధాన మివ్వలేదు రాజా. భారతి ఒక్కగానొక్క చెల్లెలు. ఆమెకు తెలుసు అన్నయ్య ఆంతర్యం. మనుష్యుల్ని చూడగానే వాళ్ల వాళ్ల నేత్రాలు యిట్టే చదివేసే శక్తి ఆమెకుంది. అంత తెలివితేటలు భారతి కెలా వచ్చాయో రాజాకే కాదు, వాళ్ళమ్మకూ తెలియదు.

మీ కోసమే బ్రతికాను కాబోలు అనుకున్నాడు రాజా ఆనాడు. బ్రతికిన్నాడు.

ఆతర్వాత పరిసరాలన్నీ కాంతను గుర్తు చేసేవిగా కనిపించాయి. చచ్చి బ్రతికేప్పుడు కూడా అంత బాధనిపించలేదు. కోలుకున్న తర్వాత స్మృతులు గుండెల్లో సూదులుచ్చుకొని పొడిచాయి.

"నువ్విక్కడుండొద్దన్నయ్యా, మనూరు పోదాం. అక్కడే ఏదో ఉద్యోగం చూసుకోవచ్చు."

భారతి యదార్థరహితమైన బోధన చేయదు. ఒక స్థిరనిర్ణయానికి, అంగీకారానికి వచ్చేవరకు అలాంటి ప్రస్తావన లేదు.

రాజా మౌనం రాజమండ్రికి తీసుకొచ్చింది.

అక్కడికి చేరిన కొన్నాళ్ళకే ఒక వుత్తరమొచ్చింది. దాన్ని భారతి రాజాకందించింది. రాజా ఉత్తరాన్ని చదువుతున్నపుడు, భారతి అతని భావాల్ని చదువుతున్నది. రాజా మగాడురోజూ దాకా ఆహారం ముట్టలేదు. అది లగాయతు అలాంటి వుత్తరం మరేదీ రాజాకు అందలేదు.

ఒకరోజు చెల్లెల్ని పిలుస్తూ, ఆమె గదిలోకి వెళ్ళాడు. భారతి అక్కడలేదు. ఏదో పనిలో నిమగ్నమైపోయి వుండి వుంటుంది. పెట్టె ఒకటి తెరిచి పెట్టి వుంది. కొన్ని బట్టలు, నగలు ప్రక్కనే వున్నాయి. 'బొత్తిగా అజాగ్రత్త మనుషులు' అనుకుంటూ వాటిని పెట్టెలో పెట్టాడు. క్రింద కొన్ని ఉత్తరాలు కనిపించాయి. చేతులోకి తీసుకుచూశాడు. అవి తనవే. కాంత రాసినవి. ఒక్కో వుత్తరం చదువుకున్నాడు.

"మీరంత ఘోరానికి తలపెట్టారని తెలిసి, పెళ్ళినాటి రాత్రి మాతిలో దూకుదామనుకున్నాను..."

"కేవలం నా అసమర్థతే మన వేర్పాటుకు కారణం. అన్నీ వున్న నా జీవితానికి శాంతి, సుఖం లేదు."

"..కులాంతర వివాహం తర్వాతి మన భవిష్యత్తునూహించుకునే తల్లిదండ్రులకి తలొగ్గాను. కాని..."

"తల్లిదండ్రుల్ని ఎదిరించలేక పోయాను.మిమ్మల్ని దూరం చేసుకున్నాను. ఫలితాన్ని అనుభవిస్తున్నాను."

"మా శ్రీవారితో పాటు నేనూ మద్రాసు మకాం మారుస్తున్నాను..."

"బ్రతుకునిండా ముళ్ళడొంకలు, తప్పించుకుందామన్నా గుచ్చుకుంటున్నాయి."

"ఈమధ్య శ్రీవారు ఏదో పసిగట్టారు. పోరుతో చచ్చిపోతున్నాను.."

"ఆత్మవంచన చేసుకొని మీకు అన్యాయం చేసాను. దేవుడు కూడా నన్ను క్షమించడు."

"బ్రతుకు నరకంగా తయారవుతూ వుంది. చేసుకున్న దానికి విచారిస్తున్నాను. నాకీ శిక్ష చాలదు."

"మీరు నన్ను క్షమించలేదు. అందుకే నాకు జవాబివ్వాలని అనుకోవడంలేదు. నేను మాత్రం రాయడం మానను."

కాంత ఒక్కో ఉత్తరంలోను, ఒక్కో జీవితం కనిపించింది. వాటిని జేబులో పెట్టుకున్నాడు.

ఎప్పుడూ లేని అన్నయ్య కోపాన్ని ఎదుర్కొన్నది భారతి. భారతిని క్షమించలేకపోయాడు రాజా.

ఉద్యోగం కోసం ఎన్నో ప్రయత్నాలు చేశాడేగాని లాభం కనిపించలేదు. పత్రికలో ఒక ప్రకటన చూశాడు. అందుకు కావలసిన యోగ్యతలన్నీ అతనికున్నాయి. అచ్చం తన కోసమే ఆ ప్రకటన వేయబడిందన్నట్టు సంతోషించాడు. దానికో దరఖాస్తు పారేస్తే, అనుకున్నట్టుగానే మూడోనాటికి, ఉద్యోగముంది రమ్మంటూ జాబొచ్చింది.

అదృష్టానికి మురిసిపోయాడు.

నకిలీలు చూసి మోస పోవదు

దర్‌బార్ కాజల్ (రిజిస్టర్డు)

కండ్ల అందానికి
రక్షణకు

రాంబీర్ కంపెని, బొంబాయి-4 BR.

దర్‌బార్‌గంద్ మరియు కాజల్ తయారుచేయువారు.

పుష్పము మీ అదృష్టం చెప్పగలదు

మీ భవిష్యత్తులో ఏమి జరుగబోవునదిన్నీ,మీ సరియైన చర్యను గురించిన్నీ మీరు తెలుసుకొనగోరినట్లయితే ఒక పోస్టుకార్డుపైన మీకుఇష్టమగు ఒక పుష్పము పేరున్నూ,మీరు వ్రాయుతేదీ, వేళవివరములున్నూ, మీసరియైన చిరునామా, వెంటనే వ్రాసిపంపండి. జ్యోతిషశాస్త్రములోని రహస్య గణితము మూలముగా మేము గుణించి, మీరు కార్డు వ్రాసినతేదీ అగాయితు 12 మాసములలోను మీ యొక్క అదృష్టము, లాభనష్టములు, జీవితమార్గము, వ్యవహారములో మీకు జయముకలుగునో, ఉద్యోగం విషయంలో మంచిచెడ్డలు, మార్పులు, ఆరోగ్య విషయము, పరదేశగమనము, తీర్థయాత్రలు, వివాహము, స్త్రీసుఖము, సంతానము, విధినిక్షేపములు,లాటరీ,అకస్మాత్ద్రవ్య లాభముమొదలగువానిని గురించి స్పష్టముగా మాసవారీగా వ్రాసి రూ. 1.25పై.లకు ఎమ్‌ాత్రము వి. పి. గా పంపగలము. వి. పి. చార్జీలు ప్రత్యేకం. దుష్గ్రహములేవైనాఉన్నయెడల శాంతిచేయు విధానం కూడా తెలుపగలము. వివరములు మా పూచీపై పంపబడును. మేము పంపిన భోగట్టా మీకు తృప్తిగా లేనియెడల పైకము వాపసుచేయబడును. ఒకసారిపరీక్షించండి. అడ్రసు ఇంగ్లీషులో వ్రాయండి.

PT. DEV DUTT SHASTRI, RAJ JYOTISHI,
(A. W. P.) Post Box No. 86, JULLUNDUR CITY.

పరిమళ

బ్రాహ్మీ హేర్ ఆయిల్



సున్నితముగా పరిమళం చేయబడిన ఈ ఆయుర్వేద హేర్ ఆయిల్ మెదడును చల్లపరచి, ఉపశమన గలిగించును. క్రమమైన బ్రాహ్మీ హేర్ ఆయిల్ వాడకం మెదడుకు కలుగు అలసటను తొలగించి, హాయిగా నిద్రపట్టించును. ఆరోగ్యమైన కురులు పెరుగుటను తోడ్పడును.



బెంగాల్ కెమికల్!

కలకత్తా
బొంబాయి
కాన్పూరు

తప్పిపోయిన రైలు

రాజా మద్రాసు వెళ్ళడం భారతికి ఇష్టంలేదు. ఒక యింటివాడిని చేయాలని ఆమె ఆరాటపడుతున్నది. ఇప్పుడు రాజా భారతిని లక్ష్యపెట్టే వైఖరి కనిపించడంలేదు. అందుకే ఆమె మౌనం వహించింది.

చెల్లెలి మౌనం కోసమే ఎదురు చూశాడు రాజా. అసరా దొరగ్గానే మద్రాసు వచ్చేసి ఉద్యోగంలో చేరాడు. చక్కని ఉద్యోగం. పనితనం చూపించి అభివృద్ధిలోకి రాగల అవకాశమున్న ఉద్యోగం. అందులోను, అతని అభిరుచికి తగిన దవడంతో కొద్ది కాలంలోనే ప్రమోషన్ వచ్చింది.

కీడు జరిగితే, తెలియక చేసిందానికి శిక్ష అనుకునేవాడు. మేలు జరిగితే, ఎవరో అసరాగా నిలబడి తనను గట్టెక్కిస్తున్నాడు అనుకుంటూ వుండేవాడు రాజా. స్వయం కృషితో పైకి వచ్చినా, వాదేంలేదు అదంతా ఎవరో శ్రేయోభిలాషులు చేస్తున్నారు అనుకునేవాడు. అతనికి స్వయం ప్రతిభ మీద నమ్మకం సడలిపోయింది. అలాగని ఒకళ్ళ మీద ఆధారపడడమూ లేదు. తనకు తానుగానే వుంటూ ఇతరుల్ని చూసి నేర్చుకునే విద్యార్థిగా వుంటున్నాడు. అతని దిప్పుడు సరికొత్త జీవితం.

మద్రాసు వచ్చినప్పటి నుంచి కాంత ఉత్తరాలు కట్టుడిపోయినయ్. బంగారు భవిష్యత్తు నూహించుకున్న కాంత సిమెంటు రోడ్డు విడిచి, కాకే తారు రోడ్డు మీద నడిచి, కత్తుల్లాంటి కంకర మీద నుంచి ముళ్ళ పొదల్లోకి అడుగెడుతున్నట్టు ఆమె ఉత్తరాలు చెప్పాయి. ఇప్పుడెలా వుందో ఏమిటో? అనుకునేవాడు.

మద్రాసు వచ్చిన కొత్తల్లో ఆమె కోసం చాలా వాకబు చేశాడు. ఫలితం శూన్యం. ఎక్కడైనా కనిపిస్తుందేమోననే ఆశ మాత్రం పోలేదు. కళ్ళు ఇంతింతలు చేసుకుని గొప్పెట్టేవరకూ వెదికాడు. ఈ అన్వేషణలో అతనికి ఒక వింత అనుభూతి కూడా లభిస్తూ వుండేది. ఒక్కొసారి అతను తనకు పిచ్చి పట్టిందేమో అనుకునేవాడు. భయం వేసేది. పిచ్చివాళ్ళకు విరివిగా దానం చేయడం మొదలెట్టాడు. మళ్ళీ లోతుగా నవ్వుకునేవాడు. కర్తవ్యం గుర్తు చేస్తున్నపుడు ఆఫీసులో అన్నీ మరచిపోతూ వుండేవాడు. ఆ తర్వాత మళ్ళీ యథాకార్యక్రమమైన అన్వేషణ. ఉదయం లేస్తూనే ఇవాళ కాంత కనిపిస్తుందని ఆశగా లేచేవాడు. రాత్రి పడుకుంటూ ఇంకా రేపుందిగా, అనే దురాశతో నిద్రించేవాడు. అందులో విసుగూ విరామమూ లేదు. దినచర్య అయిపోయింది.

కంపెనీ అధికారులి వ్యక్తిగతమైన చర్చ సహా ఉద్యోగుల్లో చాలసార్లు వచ్చింది. యజమాన్ని పనివాళ్ళ నిశిత విమర్శకు తీవ్రంగా గురవుతూ వుండేవారు. నిత్యమూ వినలేకపోయాడు రాజా. 'మనకు బ్రతుకు కావాలి, యజమాన్లకు పని కావాలి. అనవసరమైన చర్చ నాగరికత అనిపించుకోదు' అన్నాడొకసారి. ఆ మందలింపుకు అందరూ అతని వైపు బుస్సుమని చూశారు. కాని, వాళ్ళకంటే కొంచెం పై హోదాలో వున్నాడు గనక ఉబికిన ఉక్రోషాన్ని యిమిడ్చుకొని గుటకలుగా మింగారు. ఆపిమ్మట రాజెదురుగా అటువంటి ప్రస్తావన రాలేదు.

[illegible] లేదు.

'యజమాని, భార్యకు విడాకులిచ్చి కంపెనీ టైపిస్టు ప్రాణ స్నేహితురాల్ని కట్టుకున్నాడు.'

ఇవీ వాళ్ళ చర్చల్లో సారాంశం.

ఎవళ్ళెలా పోతే వీళ్ళ కెందుకు తమ పనేదో తాము చేసుకుపోక? అనుకునేవాడు రాజా. అతను వాళ్ళకు

తప్పిపోయిన రైలు

గుణపాఠం చెప్పలేడు కదా! అందుకే తనపని తాను చేసుకుపోతూ వుండేవాడు.

భారతి మద్రాసు వస్తున్నదని రాసినప్పుడు రాజా ఎంతో సంతోషించాడు. సెలవు పెట్టి తనతో





ఇంటికి రమ్మన్నప్పుడు ఆశ్చర్యపోయాడు. ఉద్యోగం అతివంతం చేసినప్పుడు బాధపడ్డాడు. చెల్లెలికి యిక కష్టం కలిగించకూడదని ఎప్పుడో నిశ్చయించుకున్నాడు. ఆమె వెంట బయలుదేరుదామని సెలవు పెట్టాడు. ఆవేశం వెంటనే లభించలేదు. కారణం 'స్పెసిఫిక్'గా రాయాలని యజమాని పుత్తరువు. తనకో బంధువుగా చూస్తున్న, వారికి తను రాశాడు. 'తల్లికి జబ్బుగా వుంది, చెల్లెలు తీసుకెళ్ళడానికి వచ్చిందని' భారతి చెప్పినట్టుగానే, వ్యక్తిగతంగా కొంచెం వివరంగా రాశాడు. అందులో అబద్ధం లేదు. తల్లికి ఎప్పుడూ ఏదో ఒక జబ్బు వుంటూనే వుంటుంది. ఆ వేషంతో సెలవు తీసుకోవడం యిష్టం లేకపోయినా, సెలవు వెంటనే మంజూరు కావడంచేత తన క్రింద ఉద్యోగికి బరువు బాధ్యతలప్పగించి బయలుదేరాడు.

స్టేషన్లో కాంతను అకస్మాత్తుగా చూసినప్పుడు అపస్మారకం కల్గుతుందేమోననుకున్నాడు. ఊహ ప్రత్యక్షమైనంత అవాస్తవిక స్థితిని అతననుభవించాడు. నిలదొక్కుకున్నాడు. దూరంగా నిలబడి తననే కళ్ళార్పకుండా సజల నేత్రాల్తో చూస్తున్న కాంత దగ్గరకి వెళ్ళాడు. తనూ అదే ట్రైనులో వస్తున్నానంది కాంత. 'టిక్కెట్ రిజర్వేషన్ కోసం పంపాను' అంది. కాని..

స్టేషన్లో జరిగిన సంభాషణ చెవుల్లో గింగుర్లు పెడుతుంది.

"మీరింకా పెళ్ళి చేసుకోలేదా మాస్టార్జీ? ఎంత అలస?

ఎక్కడికి వెళ్తుందో అడగలేదు. వాళ్ళాయన కూడా వస్తున్నాడా అని అడగలేదు. ఎక్కడుంటున్నారో అడగలేదు. వాళ్ళాయన ఏం చేస్తున్నారో అడగలేదు. ఉత్తరాలు ఇంకా రాస్తున్నావా అని అడగలేదు. జీవితం ఎలా సాగుతుందో తెలుసుకోలేదు. ఇంకా ఇంకా ఎన్నెన్నో అడగాలని ఎన్నాళ్ళనుంచో అనుకుంటున్నాడు. అన్నీ ప్రశ్నలుగానే వుండి పోయాయి. తన చుట్టూ సాలెగూడల్లే వెలవట్టే వేసినయ్. అవకాశం చిక్కినప్పుడు సమయం అడ్డొచ్చింది. మళ్ళీ ఎప్పుడో?

మొహాన్ని చేతులో కప్పుకున్న రాజాను చూసి భారతి బెంగటిల్లి పోయింది. అతనికి ఎన్నోవిధాలుగా నచ్చజెప్పజూసింది. వూరడించలేకపోయింది. ఆమె భర్త, రాజాలో కాగిన విపరీత పరిణామానికి విస్తుపోతున్నాడు. కాని ఏమీ అడగలేకపోతున్నాడు. మాట్లాడకుండా పేపరు అడ్డు పెట్టుకుని ఆలోచిస్తూ కూర్చున్నాడు.

"అన్నయ్యా... ఆమెకు పెళ్ళయిపోయింది. ఇప్పుడామె ఒకరి పెళ్ళాం.."

ఈ మాటలు రాజాలో బాగా పని చేశాయి. కాంత ఇప్పుడు మరొకరిది. తన నుంచి ఎప్పుడో వేర్పడిపోయింది. ఆమె గురించి ఆలోచించడం జ్ఞానరహితమైన పని. పరాయి స్త్రీ గురించి వూహించుకుంటున్నాననుకున్నప్పుడు అతని మనస్సు రెక్కలు తెగిన పక్షిలా విలవిల్లాడింది. కాంత పరాయి స్త్రీలా కనిపించలేదు అతనికి. పూర్వం ఎలా వుండో అలాగే కనిపించింది. పూర్వం తన కోసం ఎంతగా పరితపించేదో, అంత

లేసిన ఆమెతో ఇప్పుడూ కనిపించింది. ఆమె పేరాయది కాదు. ఆమె ఎప్పుడూ తనదే అనుకుని, చింతించాడు.

మనసు నిగ్రహించుకోలేని అశక్తతకు తనను తానే నిందించుకుని, మనసును మళ్లించుకుందామని వృథాప్రయత్నం చేశాడు.

అన్నయ్య అంతరంగ మెరిగిన భారతికి అతన్ని మామూలుగా చేసేందుకు, ఇప్పుడు కొంచెం ఎక్కువ శ్రమ కలిగినా, కృతకృత్యురాలవగల్గింది.

ఇంటికి వచ్చినదాదిగా వెళ్ళిపోతానంటూ మొదలు పెట్టాడు రాజా.

"వచ్చి రెండురోజులన్నా కాలేదు, పెంరోజులు కదా సెలవు పెట్టింది, వెళ్ళడానికి వీల్లేద"ని బంధువర్గమంతా పట్టుబట్టారు. మరో రెండురోజులు ముళ్ళ మీద నుంచున్నాడు రాజా.

ఆ ముళ్ళ మీద నిలబడ్డ రోజుల్లో, వూళ్ళో అమ్మాయి లందరూ అతనికి చూపించబడ్డారు. పరాయి వూళ్ళోవాళ్ళు కూడా రావింపబడ్డారు. ఈ 'ఫేషన్ షో' అతనికి సుతరామూ యిష్టంలేదు. భారతి ఇదంతా చేస్తూ వుంది.

ఎప్పుడెళ్ళి మద్రాసులో పడిపోదునా అనుకుంటున్న రాజాకు అక్కడి వాళ్ళ పనులేమి రుచించడంలేదు. కోనుతో నుంచి బయట పడేందుకు తపిస్తున్నాడు.

భారతిది పట్టువిడిచే తత్వంకాదు. 'ఎలాగైనా సరే పెళ్లి చేసుకుతీరాల్సిందే' అంది. తల్లి సరేసరి, ప్రాణత్యాగం చేసుకుంటానంటూ కూర్చుంది.

కాంత కూడా తన్ను పెళ్లి చేసుకోమనే అన్నది. 'మంచి సంబంధం చూసుకుని మీరు పెళ్ళి చేసుకోండి మాస్టారూ...' అంది. 'నన్ను మరచిపోవద్దు మాస్టారూ' అనికూడా అన్నది.

"నువ్వు చచ్చిపోతానన్నా 'అది' లెక్కచేయలేదు, ఆడదైతే అలా చేయదు. అదో రాయి" పాటి స్త్రీగా చెల్లెలి ఉపదేశం అతన్ని చలనరహితుడ్ని చేసింది. మొండి ధైర్యం అనహించజేసింది. బంధుపాశంతో బ్రతుకు వోడిపోయింది.

అతని ప్రమేయం లేకుండానే, ఒక అందగత్తెను చూసి ముహూర్తం పెట్టించింది భారతి. ఘనంగా పెళ్ళి జరిపించేసింది.

రాజా బండ తగిలించుకోవడంతో బంధువర్గమంతా గుండెల మీద చేయి వేసుకున్నారు. ఈనాటికి కొడుకు ఒక యింటివాడైనాడని అతని గతాన్ని తలుచుకున్న తల్లి ఆనందభాష్పాలు రాల్చింది. ఇక్క డతను ఎక్కడ ఎలా వున్నా ఆమెకు ఫరవాలేదు. అతన్ని కంటికి రెప్పలా చూసుకోడానికి భార్య వున్నది, అనుకుని ఆనందించింది.

అక్కడ ఇల్లు చూసుకొని, మళ్లీ వచ్చి భార్యను తీసుకువెడతానన్నాడు రాజా. భారతి ససేమిరా కూడాబెట్టు కెళ్లాల్సిందే అంది. అతనెన్ని చెప్పినా విన్లేదు.

సెలవు పూర్తవగానే ఆఫీసులో అడుగెట్టి పిడుగు లాంటి వార్తను విన్నాడు రాజా.

'కంపెనీ యజమానురాలు యాక్సిడెంట్‌లో చచ్చిపోయారని.'

"మీరు శుభలేఖలు పంపించారు చూడండి, బహుశా మీ పెళ్లి అదే రోజు ననుకుంటా..."

వార్త వినిపించిన వాడి వ్యంగ్యానికి మనసులోనే తిట్టుకున్నాడు. ఆమె చచ్చిపోతే చచ్చిపోయింది, ఆ చావులో తన పెళ్ళిని కలపడమెందుకని విసుక్కున్నాడు. అస్వస్థతగా కాలు గాలిన పిల్లిలా తిరుగాడాడు.

ఆమె గురించి ఇదివరలో విన్న దానికన్నా, ఆరోజు వింత వింత కథలు తెలిశాయి. వాటిలో ఎంతవరకూ నిజానిజాలో భగవంతుడికే తెలియాలి. 'చచ్చిపోయినామె ఆత్మశాంతి కోసమైనా వీళ్ళు నోరు మూసుకుంటే బావుణ్ను' అనుకున్నాడు.

కంపెనీ వ్యవహారాలు చూస్తున్న వారిలో ప్రథముడు రాజే గనక, లాయరుగారి ఆహ్వానాన్ని మన్నించి ఆయన ఇంటికి వెళ్ళాడు.

"మీ నడవడి, పనితనము అమ్మగార్ని బాగా మెప్పించాయి. అందుకే మీరు వృద్ధిలోకి వచ్చారు. మీ గురించి అప్పుడప్పుడు నాతో చెప్పేవారు కూడాను.' అన్నాడు లాయరు.

ఆమె అభిమానానికి రాజా కళ్లల్లో నీళ్ళు నిండాయి. అంత మంచి తల్లిని చూడలేకపోయానే అని చింతించాడు.

"చూడండి, ఈ కాయితాలు మీ చేతుల్లో పెట్టడం నా విధి." కొన్ని కాయితాలు రాజా చేతుల్లో పెట్టాడు.

"ఇవి చాలాకాలమై వ్రాయబడ్డాయి. ఇవే ఈమధ్యన రాయబడి వుంటే చాలా గొడవ వచ్చి వుండేది." అని సంభాషణ పొడిగించాడు లాయరు.

"ఆ.. మరచిపోయాను, వారు చచ్చిపోయే ముందు మీకీ కవర్ని రహస్యంగా అందజేయమని అమ్మగారి సెలవు." అని అంటూ అతనికో కవరు అందించాడు.

యాంత్రికంగా, అనిమిత్తంగా దస్తావేజుల్ని తిరగేసిన రాజాకు మతిపోయింది. వాస్తవమేదో అవాస్తవమేదో అతనికి తెలియడంలేదు. కని గుడ్డి, విని చెవుడుగా అయింది అతని పరిస్థితి.

"నేనిది నమ్మను..." అని గట్టిగా అరిచాడు.

"నేను అమ్మగారి లాయర్ని. ప్రత్యక్ష సాక్ష్యాన్ని. నమ్మించడం నా వంతు." అన్నాడు లాయరు అతని పరిస్థితి నవలోకించి.

ఇంతటి మహోదార్యమైన ఆ దేవతని చూడాలని పరితపించాడు.

"నాకామెను చూపించండి, ఆమెను చూపించండి" అని అర్థించాడు.

"ఆమె చచ్చిపోయి చాల రోజులైంది."

"అవును.. ఆమె చచ్చిపోయింది.. చాల రోజులైంది.." గొణుక్కున్నాడు రాజా.

"పోనీ ఆమెదేదైనా ఫోటో చూపించండి, ఆ అమ్మకు నేను మొక్కుకోవాలి... ప్లీజ్..."

"అటువంటివి ఇక్కడేమి ఉన్నట్టు లేదు. ఆమెకు ఫోటోలు దాచుకోవడం లాంటి అభిలాష ఏంలేదు. నా అశక్తతకు మన్నించండి."

జుట్టు పీక్కున్నాడు రాజా. పిచ్చెత్తినట్టుగా చేతులో కాయితాల్ని విసిరి కొట్టేశాడు.

రాజా నా పరిస్థితిలో వుంచి లాయరు బయటికి నడిచాడు. బహుశా డాక్టర్ని తీసుకురావడానికై వుంటుంది!

ప్రక్కనే బల్ల మీద పడ్డ కవరు ఫేన్ గాలికి రెపరెపలాడింది. తిరిగి రాజా వళ్ళోపడింది.

ఏదో స్ఫురించినట్టుగా దాన్ని చటుక్కున చేతులోకి తీసుకున్నాడు. పర్రున చించి చదవడం మొదలెట్టాడు—

"మాస్టారూ...

మన విషయం తెలిసిన మా ఆయన నాకు విడాకులిచ్చారు. స్వార్థంతోనే మిమ్మల్ని మద్రాసుకు రప్పించాను. పని చేస్తున్న కంపెనీ నాదని తెలిసినప్పుడు మీరు నాకెక్కడ దూరమైపోతారోనని భయపడ్డాను. నేనెన్ని వుత్తరాలు రాసినా సమాధానమివ్వని మీరు నన్ను క్షమించరని తెలుసు. మీ కోసమే నేను స్టేషనుకు వచ్చాను. నేనూ మీతో వచ్చేదాన్నే.. రైలు తప్పిపోయింది. మీ శుభలేఖ నా జీవితానికి మంగళ గీతం పాడుతుందనుకున్నాను మాస్టారూ...? ఈ ఆస్తిని స్వీకరించి నాకు శాంతిని ప్రసాదించండి. నేనెక్కడున్నా మీ దానినే. నన్ను క్షమించరూ.. ?

మీకు కాని మీ

'కాంత'

"కాంతా.." అన్న రాజా పిచ్చి కేకకు ఇల్లంతా అదిరింది. ●